మిట్టమధ్యాహ్నం పదిగొళ్ళ గుండెల్లోగా సూర్యుడు మండిపోతున్నాడు. బయట నిలబడ్డ ప్రతి ప్రాణీ గూడు చేరటానికి త్వరపడుతుంది.

జగన్నాధంగారు 'ఉస్సు' రనుకుంటూ ఇంట్లోకివచ్చి, తరాలు చూసిన పాత చెక్కవాలు కుర్చీలో కూలబడ్డారు. కాళ్ళచెప్పులు వదులు చేసుకుని దుమ్ము కాళ్ళు కడుక్కునే వోపికలేక ముడుచుకోవాలనా లేక చాచుకోవాలనా అని కాసేపు సందిగ్ధపడి, చివరకి బారజాపి, పై ఉత్తరీయంతోచెమట అద్దుకుంటూ కళ్ళు మూసుకున్నాడు.

కనుబొమ్మల మధ్యనున్న అస్పష్టమయిన ముడతనిచూసి, తండ్రి మనసులోవిచారం గూడుకట్టుకుని ఉందని జయలక్ష్మి గ్రహించుకుంది., నెమ్మదిగా లోపలికి వెళ్ళి కాళ్ళు కడుగుకోటానికి పెద్దచెంబు నిండా నీళ్ళు త్రాగటానికి చల్లని నీళ్ళు తెచ్చింది.

'కాళ్ళు కడుక్కో నాన్నా !'

జగన్నాధంగారు కళ్ళుతెరచి చూశారు. నెమ్మదిగా లేచి ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రంగా కడుక్కుని లోపలికి వచ్చారు. జయలక్ష్మి తువ్వాలు అందించగా, తుడుచుకుని మళ్ళా కుర్చీలో చతికిలబడారు. కాళ్ళు ముడుచుకుని ఒక నిమిషం 'హాయి'ని అనుభవించారు.

'మంచినీళ్ళివిగో నాన్నా'





చల్లటి నీళ్లు గడగడా తాగేసి, నెరసిన మీసాలు తువ్వాలుతో అద్దుకున్నాడు.

'ఇంకాసిని తేనా నాన్నా'

'వద్దులే తల్లీ అమ్మేదీ? పడుకుందా?'

'ఆఁ లేపనా?'

'వద్దులే ...' అంటూండగానే పార్వతమ్మ గదిలోకి వచ్చింది.

'ఎక్కడా? మీ రొస్తారేమో అని అనుకుంటూనే నడుంవాల్చాను. ఇంతకీ వెళ్ళిన పనే మయింది?' ఆత్రుతగా అడిగింది పార్వతమ్మ.

జగన్నాథంగారు కళ్ళువాల్చుకుని, మట్టి పట్టిన గోళ్ళు చూసుకున్నారు. జయలక్ష్మి గుండె గొంతుకలోకి వచ్చింది.

'ఆఁ ఏమవుతుందీ. మామూలే.'

జయలక్ష్మి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

'ఎంతకావా లేమిటి కట్నం?' నిస్పృహగా అడిగింది పార్వతమ్మ.

'పాపం ఎంతోలేదులే. లాంఛనాలు కొక రెండువేలు'

పార్వతమ్మకి కోపంవచ్చింది.

'లేకపోతే అంతా మీకు మల్లే అనుకున్నారా? ముందు ఆడపిల్ల ఉందన్న జ్ఞానం లేకుండా 'ఆదర్శాలు' అంటూ కాణీ కట్నం లేకుండా కొడుకుల పెళ్ళిళ్ళు చేశారు. అపుడు నేనెంత మొత్తుకున్నా చెవిన వేసుకున్నారా?'

'పార్వతీ! ఇపుడు మనమెలా బాధపడుతున్నామో వాళ్ల తలితండ్రులుకూడా అలా బాధపడి ఉంటారంటావా లేదా? మన కోడళ్ళంతా మనలాంటి ఇళ్ళనుంచివచ్చిన వాళ్లే కదా? ఆ మంచిపనికి, దీనికి లంకెట్టకు'

'ఆఁ మీ మంచి ఇపుడు కంచంలో అన్నం పెడ్తోందిగా' విసురుగా అటు ప్రక్కకు తిరిగి కూర్చుంది పార్వతమ్మ.

కుర్చీలో జారగిలబడి, చేతులు వెనక్కి వేశారు జగన్నాథంగారు.

'ఏదో గంతకుతగ్గ బొంతకూడా కనబడటం లేదు.'

జయలక్ష్మి మెల్లగా ఇవతలకి వచ్చింది. కూతురు వంకచూసి నవ్వుతూ జగన్నాథంగారు.

'ప్రతి కొడుకు తండ్రి, తనయింటి అప్పులలో కొంత భాగమన్నా కొడుకు కట్నంలోనించి తీర్చాలను కుంటున్నాడు. కొడుకులుకూడా ఒక పెట్టుబడే నేటి రోజుల్లో' అన్నారు.

జయలక్ష్మి నవ్వలేదు. తండ్రికేసి నిశ్చలంగా చూసింది.

'నేను కాలేజీలో చేరనా నాన్నా'

జగన్నాథంగారు వెడనవ్వు ఒకటి నవ్వి, వేళ్ళు విరుచుకున్నాడు.

'అమ్మాలూ! ఇంటద్దెని అన్నయ్యలు నలుగురూ పంచుకుంటున్నారు. వాళ్ళు పంపించే తలా పదిహేనులో ఇంటద్దె 30 పోను, మిగిలిన ముప్పై, నా పించను ముప్పై ఏదో ప్రైవేట్లుపయి వచ్చే పదిహేనో, ఇరవయ్యో, ఇదేగా మన బ్రతుకు. ఫీజులేదు కాబట్టి, ఎలాగో ఈ స్కూలు ఫైనలయింది. కానీ కాలేజీఅంటే మాటలా?'

'మార్కులు మంచివి వచ్చాయిగా నాకు స్కాలర్‌షిప్ రాదా ?'

'ఎప్పుడొస్తుందది ? మన ముడుపులన్నీ అయిపోయాక, చేసిన అప్పు తీర్చటానికి ఆఖరుకి వస్తుందది. ఈ లోపు ఖర్చులు ? అయినా మనం కనీసం వెనకబడ్డ వాళ్ళమన్నా కాదయ్యె స్కాలర్‌షిప్ కోసం నమ్ముకోవటానికి.'

'అబ్బాయి లేమంటున్నారు?' దిగులుగా అంది పార్వతమ్మ. జగన్నాథంగారు ఆ కుర్చీలో ముడుచుకొని ఒక ప్రక్కకు వత్తిగిలారు.

'పాపం వాళ్లేమంటారు? వాళ్లేమన్నా ఆఫీసర్లా? ఒకడు గుమాస్తా, ఒకడు ఫోర్‌మెన్, ఒకడు అటెండరు. ఇంకొకడు పోష్టుమాష్టరు. ఏదో వాళ్ళ బ్రతుకులు వాళ్ళు బ్రతుకుతున్నారు. అదేచాలు.'

చిన్నగా నిట్టూర్చి, పార్వతమ్మ అక్కడే కొంగేసుకు పడుకుంది. జగన్నాథంగారు లేచి, అక్కడే మంచం వాల్చుకుని పడుకున్నారు. జయలక్ష్మి నెమ్మదిగా లోపలకు పోయింది.

* * *

'తనకి పెళ్ళెలా అవుతుంది?' అనే ఆలోచనలో పడింది జయలక్ష్మి, పరీక్షలయిందగ్గర్నించి కుట్టుమిషన్ సెంటర్‌కి వెళ్ళి కుట్టు నేర్చుకుంది. ఏకాగ్రత ఎక్కువ అవటం వలన తనందరికంటె బాగానే కుడుతుంది. తన బ్రతుకు తను బ్రతుకగలదు. కాని అది కాదు సమస్య.

'తనకి పెళ్ళెలా అవుతుంది?'

తల్లితండ్రులు కట్నాలిచ్చి, ఘనంగా పెళ్ళిచేయలేరు. ఎవరయినా కొద్ది ఖర్చుతో గుళ్లో పెళ్లి చేసుకోవచ్చిందే. తన హృదయం తెలిసి, తన నెవరు చేసుకుంటారు? ఒకళ్లని ప్రేమించే[illegible] [illegible] కాదు తనది.

తనకే మగవాడితోనూ పరిచయంలేదే. పురుషులను దూరంగా ఉంచుతుంది తను. అయినా తను పదిమంది మగవారి మధ్యయేమయినా పనిచేస్తోందా? అన్నలుగల స్నేహితురాళ్ళున్నారా? తనకు పురుషులతో పరిచయమేర్పడే ఎటువంటి అవకాశములేదు.

'మరి నాకు పెళ్ళెలా అవుతుంది?'

జయలక్ష్మి బుర్ర వేడెక్కింది. ఆలోచనతో మగత నిద్రలోకి జారింది.

* * *

ఉదయం ఏడున్నర నుండి పదిన్నర వరకు, సాయంత్రం రెండు గంటలనుండి నాలుగ్గంటల వరకు చిన్న నర్సరీ ప్రారంభించింది జయలక్ష్మి. దాని కెన్నో తిప్పలు పడాల్సి వచ్చింది!!

ధనవంతుల పిల్లలు ఎలాగూ తనలాంటి దాని బడికి పంపించరు. అందుకే తన వీధిలోని మధ్యతరగతి కుటుంబాలలో కాస్త నడక, మాట వచ్చి, బడికి వెళ్ళే వయసు లేని 3,4 సంవత్సరాల చిన్న పిల్లలని, వాళ్ళ తల్లులని బతిమలాడి హో పదిహేను, ఇరవైమందిని పోగేసింది.

ప్రవేశ రుసుముగాని, ఘనమైన చందాలు (డొనేషన్లు) గాని లేవు. యూనిఫాం, మధ్యే, మధ్యే పానీయాలు (బదులలో పిల్లల నుండి అదనీ, ఇదనీ 10పై, 5పైలు చందాలు వసూలు చేసే పద్ధతి) లేదు. అనవసరమైన, ఆర్థికంగా ఇబ్బంది కలిగించే రూల్సు ఆ బడికేం లేవు. ఒక్క నెలకు రెండు రూపాయల ఫీజు తప్ప. విపరీతమయిన పని వత్తిడిలో నలిగిపోయే తల్లులకి ఇదెంతో హాయనిపించింది. అందుకని, వాళ్ళంతా తేలిగ్గానే అంగీకరించారు.

తమ రెండు గదుల ఇంటిలో వంటిల్లు గాక రెండో గదిని బడి క్రింద మార్చింది జయలక్ష్మి. వాకిట్లో ఉన్న కాస్త ఖాళీ స్థలాన్ని వాళ్ల ఆటస్థలం క్రింద చేసింది.

వాళ్లచేత ఆడించడం, చిన్న చిన్న పాటలు నేర్పడం ఇదే ఆ బడి సిలబస్. అంతా ఆ చుట్టు ప్రక్కల పిల్లలే కాబట్టి వాళ్ల భద్రత కోసం తనే వాళ్ళని వెళ్లి తీసుకు వచ్చి, తిరిగి దింపి వచ్చేది.

'మీరెవరయినా సినిమాలకిగాని, ఎక్కడయినా వెళ్లదల్చుకుంటే, పిల్లలు దగ్గర అలవాటయ్యారు కాబట్టి, వాళ్ళ

ఇక్కడ వదిలేసి వెళ్ళండి, ఏదో మీ ఇక్క్యనుసారం, మీ పనివాళ్ళకిచ్చినట్లే పావలో, అర్ధో నాకివ్వండి.'

నిస్సంకోచంగా జయలక్ష్మి నుండి వచ్చిన ఈ సూచనకి మొదట తల్లులు ముక్కు మీద వేలు వేసుకున్నారు.

'డబ్బు ఎంతపనయినా చేయిస్తుంది' ఈసడించింది ఒక అతివ.

'అంత దరిద్రంలో ఉన్నారు కాబోలు' జాలిపడింది మరో జలజాక్షి.

'తనకంటే మనమే మెరుగన్నమాట' తను అదృష్టాన్ని తనే అభినందించుకుంది ఒక అల్ప సంతోషి.

ఏమయినా ఈ సూచనని అందరూ మన స్ఫూర్తిగా మెచ్చుకున్నారు. వాళ్ళందరూ నెలకి కనీసం రెండు సినిమాలు చూడల్సిందే అటువంటప్పుడు నిద్ర ఆపుకోలేని ఈ ఎడ పిల్లలబాధ వాళ్ళ కనుభవక వైద్యమే. ఈనవక నర్సరీ బీదతల్లులకి తెరిపినిచ్చింది,

జయలక్ష్మికి తన పనులలో దోషమేమీ కన్పించలేదు. జీవితమంతా మధ్యతరగతి లోనే గడిపిన తండ్రీ ఆదాయాన్ని కల్పించే పితిబాహ్యంకాని ఈపనులకు తన ఆమోద ముద్ర నిచ్చాడు. తన సహకారాన్ని, సల హాల్ని అందిస్తూ జయలక్ష్మికి చేదోడు వాదోడుగా నిలబడ్డాడు.

దీనికంతటికీ ఆమోదించనిది పార్వతమ్మ ఒక్కర్తే.

'పాచిపన్కంటే తక్కువ' అని ఆవిడ ఆక్రోశించింది.

'ఏంతమంది అప్పడాలు, వడియాలు చేసుకుని సూపర్ బజార్‌లో అమ్మటం లేదు? అంతకంటే హీనమంటే ఈపని?' అని జగన్నాథంగారు ప్రశ్నించారు.

'పాచిపనిచేసి, వాళ్ళ ఇళ్ళల్లో మిగిలిన అన్నాలు తెచ్చుకుని తినటంలేదుగా' అని అప్పుడప్పుడూ తృప్తిపడ్డా, చుట్టుప్రక్కల వాళ్ళంతా తమల్ని పనివాళ్ళుగా చూస్తున్నా రనిపించటంవలన, ఇన్ ఫే రి యా రి టీ కాంప్లెక్స్ (తక్కువభావాన్ని) కలిగి, పారు గిళ్ళకి వెళ్ళటం మానేసింది పార్వతమ్మ..

తల్లిబాధని అర్థం చేసుకుంది జయ లక్ష్మి.

'వాళ్ళు మనల్ని హీనంగాచూసి మాట్లా డితే, మనం తలెత్తుకుని వాళ్ళతో సరి సమానంగా నిలబడాలి. మనంచేసే ఈ పనుల్లో మనలాభం మనకి, వాళ్ళసుఖం వాళ్ళకి ఉన్నాయి. అది మనం మర్చిపో గూడదు. కాని మనం వెనుకడుగువేసి, తలొం చుకు నిలబడితే నిజంగానే పనివాళ్ళమో, ముష్టివాళ్ళమో అనే అనుకుంటుంది ఈలోకం'

జయలక్ష్మి మాటలకి నిట్టూర్చింది తల్లి.
'ఏమోనమ్మా! నీకేలా అవుతుందో ఎప్పుడవుతుందో పెళ్ళి. అసలు నీవిలాంటి పనివాళ్ళపనులు చేస్తూంటే నిన్నెవడు సాటి వాడు చేసుకునేడి? ఇది పరువుగలవాళ్ళు చేసే పనేనా?' జయలక్ష్మి నవ్వింది.

'అమ్మా! నువ్విలా అంటూంటే చిన్న ప్పుడు చదివిన చందమామలో కథ జ్ఞాపకం వస్తోంది. ఒకప్పుడు రాజ్యాలేలిన రాజవంశం వాడు అన్నీపోయి సామాన్య సైనికుడు అయితే, అతనికి ఏరాజూ కూతుర్నివ్వటానికి ఒప్పుకోడుట. పరువూ—ప్రతిష్ఠ, అన్నం పెట్టవే ఈరోజుల్లో'

'నీకిహ నవ్వంగా పెళ్ళికాదే తల్లీ' తల్లి మొత్తుకుంది· జయలక్ష్మి పైకి నవ్వేసినా లోపల ఆలోచనల్లో పడ్డది. తనకి నవ్వంగా పెళ్ళికాదూ? అంటే? కాలక్షేపానికి, అర్థ నకి తను సంకల్పించిన పనులే తన కష్టం అవుతాయా? తనిలా కన్యలాగే ఉండి పోతుందా?'

ప్రక్కవీధిలో ఉన్న తన బడిపిల్ల లలితని పిల్చుకుపోవటానికి జయలక్ష్మి వాళ్ళింటి గుమ్మం ఎక్కింది.

'లలితా! రెడీయేనా? ఆడుకోటానికి వస్తావా?'

లలిత రెండుచేతులూ చాస్తూ పరిగెత్తు కుంటూ ఎదురొచ్చింది.

'టీచర్! టీచర్! మరి!... మరి... మరేమో...' ఉత్సాహంగా ఏదో చెప్పటానికి ఆత్రుత పడసాగింది ఆ చిన్నపాప.

'ఏంటీచర్ మీయింటికి చుట్టాలొచ్చారా ఇవ్వాళ' నవ్వుతూ అందించింది జయలక్ష్మి.

ఇంతలోకే ప్రక్కవాటాలోంచి ఒక చిన్న పిల్ల నెత్తుకుని ఒక తరుణ వయస్కుడు, ఇంట్లోంచి లలిత తల్లి తులశమ్మగారు ఒక్కసారే రంగంమీదికి వచ్చారు.

'ఇదిగో చూడమ్మా జయలక్ష్మి! వీళ్ళు మా ప్రక్కింట్లోకి మొన్ననే వచ్చారు. కామేశ్వరరావుగారని తాలూకాఫీసులో పని చేస్తున్నారు. ఆ పిల్లకి తల్లిలేదు. ఇంటి దగ్గర పనివాళ్ళకి అప్పచెప్పేబదులు, నీ దగ్గరికి పంపించమంటున్నాను. ఆ అమ్మా



యని కూడా రోజూవచ్చి తీసుకువెళ్ళి
'ఏమ్మా శైలూ మా పాప తో పా టు వెళ్తావా?'

తులిశమ్మగారు ఆ పాపని తీసుకొనివచ్చి, జయలక్ష్మికి అప్పజెప్పారు. చిన్నప్పట్నించీ పనివాళ్ళకి అలవాటవటంవలన కాబోలు శైలజ నిర్భయంగావచ్చి జయలక్ష్మిదగ్గర నిలబడింది.

'అలాగేనండీ ! రామ్మా పాపా' అంటూ శైలజచేయి పుచ్చుకుంది జయలక్ష్మి.

'చిన్నమాట టీచరుగారూ !' అంటూ శైలజ తండ్రి ఒక అడుగు ముందుకు వేశాడు.

వెనుతిరగబోతున్న జయలక్ష్మి, నిలబడింది.

'మీ బడి ఏడున్నరనుండి పదిన్నరవరకు అని విన్నాను. కాని నేను పదిగంటలకి ఆఫీసుకి పోతాను. కాబట్టి దయచేసి మా పాపను మాత్రం మీరు పదిగంటలనుంచి, సాయంత్రం అయిదుగంటలవరకూ ఉంచుకోండి.'

జయలక్ష్మి ఒక నిమిషం ఆలోచించింది.

'అలాగే లెండి. కాని మీరు పదిగంటలకి మా యింటికి వచ్చి దిగబెట్టండి; ఆ టైమ్‌లో నాకు వచ్చి తీసుకువెళ్లటానికి వీలుగాదు.'

'మంచిది. రామ్మా శైలూ ! నీవు తర్వాత వెళ్దువుగాని.'

శైలజ తిరిగి తండ్రి దగ్గరకువెళ్లి నిలబడ్డది.

'ఇలాంటి అవకాశం మా పాపకి లభించటం మా అదృష్టం' ఆయన కృతజ్ఞతగా మెచ్చుకోలుగా అన్నాడు జయలక్ష్మితో.

'ఇది నా కాలక్షేపం. మా బ్రతుకు తెరువు. ఇందులో మీరు కృతజ్ఞత తెల్సుకోవల్సిందేమీలేదు.' జయలక్ష్మి పైకి నిబ్బరంగా మాట్లాడినా స్వరపేటికలో ఎక్కడో లోపల తంత్రులు వణికాయి. లలితను తీసుకుని వెళ్లిపోయింది.

'అభిమానం, తెలివి, హుందాగల పిల్ల.'

చూస్తూ నిలబడిపోయిన కామేశ్వరరావుతో, జయలక్ష్మికి ఒక సర్టిఫికేట్ ఇచ్చి, ప్రొద్దున్నే పని ఆగిపోయినందుకు హడావిడిగా లోనికి పరిగెత్తింది తులిశమ్మగారు.

* * *

ఆరోజు పదిగంటలకి శైలజని దింపి వెళ్లిపోయాడు కామేశ్వరరావు

'ఎవరే ఈ పాప' అని అడిగిన తల్లికి పరిచయం చేసింది జయలక్ష్మి.

'మనవాళ్లేనా.'

'ఏమో తెలియదు.'

తల్లి ఆలోచనల్ని పసిగట్టి నవ్వుకుంది జయలక్ష్మి. పార్వతమ్మ మెదడు చురుకుగా పనిచేయసాగింది. వారం పదిరోజులు అతన్ని నునిశితంగా పరిశీలించింది. కులం, గోత్రం భోగట్టా చేసింది. అతనికి రెండోపెళ్లి చేసుకోవాలని ఉందో లేదో తులిశమ్మద్వారా సమాచారం సేకరించింది. పైకి చెప్పకోక పోయినా పార్వతమ్మ పరితాపం తులిశమ్మకి తెలుసు. అందుకని తనో మగపెళ్లివారయినట్లు, ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా సమాచారం అందించి, ఉత్కంఠ పెంచి, ఆనందించింది.

ఆదుర్దా పట్టలేక భర్తను హెచ్చరించింది పార్వతమ్మ.

'ఆయన ఈ ఊరుకొచ్చి పట్టుమని పదిహేనురోజులు కాలేదు. అప్పుడే ఆయన్ని వేటాడమంటావుటే. పోనీ మనిషి బాగున్నాడు మన కులం కాకపోయినా చేసేద్దామా?' అంటు నవ్వారు జగన్నాథంగారు.

'ఖస్సు'మంటూ లేచింది పార్వతమ్మ,

'మీ కన్నీ వేళాకోళాలే దాని మెళ్లో ఆ తాడు ఎప్పుడు పడుతుందా అని బెంగతో ఛస్తున్నా నేను.' అని కళ్ళనీళ్ళు పెట్టుకుంది.


'ఊఁ నీ పిచ్చి చల్లగా ఉండా. నాకు మటుకు లేదుటే ఆ బెంగ.'

'ఇంట్లో కూర్చుంటే ఎలా అండీ! నలుగుర్నీ కనుక్కోవాలి ఏమన్నా ఉన్నాయోమో అని.'

'ఊఁ సరేలే. అబ్బాయిలకి కూడా రాశాలే ఏమన్నా చూడమని.'

* * *

జయలక్ష్మి పెట్టిన అనపవిత్తులా ఇప్పుడు కాయలు కూడా కాస్తున్నాయి.



కామేశ్వరరావుతో జగన్నాధంగారు పరిచయం కల్గించుకున్నారు. సాధారణంగా సాయంత్రంపూట తమ యింట్లోనో, అని నింట్లోనో కబుర్లతో కాలక్షేపం చేయసాగారు.

మొదట జయలక్ష్మి కూడా వాళ్లతో కూర్చుని కబుర్లాడేది. కాని రోజులు దొర్లిన కొద్దీ, తల్లితండ్రుల ఆంతర్యం గ్రహించి, కామేశ్వరరావుని తప్పించుకు తిరిగేది.

ఆలోచించిన కొద్దీ జయలక్ష్మికి పెళ్లంటే అసహ్యం వేయసాగింది. తల్లీ తండ్రి వల వేసి చేపని పట్టే జాలరుల్లాగా కనిపించారు. పెళ్లిళ్ల మీద, ఆడ పుట్టుక పుట్టిన తనమీద ఏదో చెప్పలేని ఆగ్రహం పుట్టుకు వచ్చింది.

'అసలు నాకు పెళ్లేవద్దు' అని లోపల్లోపల శపథం చేసుకుంది.

కామేశ్వరరావుని సాధ్యమయినంతమటుకు తప్పించుకు తిరగసాగింది. తన నర్సరీ కార్యక్రమాల్లో పూర్తిగా మునిగిపోయింది. పిల్లలకై క్రొత్త పాటలు, క్రొత్త కథలను సేకరించటం కోసం లైబ్రరీల చుట్టు తిరుగసాగింది.

జయలక్ష్మిని జగన్నాధంగారు బాహ్యంగానే గమనించారు కాని, అంతరంగాన్ని పరిశీలించలేకపోయారు. కాలం గడిచినకొద్దీ కామేశ్వరరావుకీ, జగన్నాధంగారికీ మధ్య స్నేహం దృఢతరమైంది. వివాహానికై అతన్ని కదలేసేముందు కూతుర్ని ఒక్కసారి కనుక్కోవటం మంచిదనుకున్నారు. ఒక సుముహూర్తాన, పార్వతమ్మ ఎదుట జయలక్ష్మితో విషయం కదలేశారు.

ఆ ప్రస్తావన ఎప్పటికైనా వస్తుందని, అంతరంగికంగా ఎదురు చూస్తున్న జయలక్ష్మి, తీరా ఆమాటా కాస్తా వచ్చాక, బోనులో పులిలా ఒక్కసారి ఎగిరిపడ్డది.

'నా కసలు పెళ్లేవద్దు.'

'ఏం' విస్మయంగా జగన్నాధంగారు, ఆగ్రహంతో పార్వతమ్మగారు ఒక్కసారే నోళ్లు తెరిచారు.

'లేకపోతే ఏమిటి నాన్నా ఇదంతా? ఇప్పుడాయన్ను నువ్వడిగితే ఏమనుకుంటారు? ముందాలోచనతో ఆయనతో స్నేహం చేసుకున్నామనుకోరా? లోకమంతా మనల్ని చులకనగా చూడదా? నా పెళ్లికోసం, మన ఆలోచనల్ని వక్రమార్గం పట్టించటం నాకిష్టంలేదు. నాకిదంతా అసహ్యంగా ఉంది. పెళ్లి కాకపోతే మరేం కొంప మునగదు. నా కసలు పెళ్లేవద్దు.'

పార్వతమ్మ ఏదో కోపంగా మాట్లాడబోయింది. జగన్నాధంగారు 'నువ్వూరుకో' అన్నట్లు సైగ చేసారు.

'ఏం తల్లి! నీకు నేను వలపన్నుక్కూర్చున్న వేటగాడిలాగా కనిపించానా? మనకేమీ ఆస్తిపాస్తుల్లేవు అడిగినకట్నాలు గుమ్మరించటానికి. ముక్కూమొహం తెలియనిచోట కట్నమే ప్రధాన మవుతోంది, తెలిసిన వారితో సంబంధం ఏర్పరుచుకోటాన్ని 'వల వేయటం' అని అనుకుంటే ఎలా? ఇంతేనా నువ్వు నన్ను అర్థం చేసుకుంది?'


## మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక ఆకలి, దాహము పొందుదురు శరీరమంతాపోట్లుగా నుండును. శారీరక మానసిక బలహీనం పొంతుతూ, దినదినమునకు తూకం తగ్గుతూ వుండెదరు. దురదలు, చర్మవ్యాధులు, మందమైన లివరు, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా పనిచేయని మూత్ర కోశములతో బాధపడు చుందురు. ఈ వ్యాధిని యిలాగే నిర్లక్ష్యం చేసినచో కీళ్ల నొప్పులు చూపు మాంద్యము, మైకము, అతి మూత్రము, రాచపుండ్లు, శారీరక మానసిక శక్తిలోపము, అలసట మొదలైన వ్యాధులు కలుగగలవు.

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీన కాలమునుండి ప్రఖ్యాతి చెందిన యూనాని వైద్య విధానముతో అపూర్వమైన వనమూలికలు, ఔషధులతోను, కషాయములతోను, శాస్త్రీయముగా తయారైన బిళ్లలు— ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్ బిళ్లలు" వేలకువేలు ఉపయోగించి, బాగుపడి, మరణ గహ్వరమునుండి రక్షింపబడినారు. ఈ మందు వాడడం ప్రారంభించిన కొద్ది దినములకే తరచు మూత్రవిసర్జన ఆగిపోయి, సగభాగము జబ్బు నయమైనట్లే అనిపించును.

"యూరిటోన్" పోదుపైనది. నిరపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలు లేవు. సామాన్య ఆరోగ్యము కలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణము గలదు. గాన, వాడవచ్చును. వివరముల క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర: 40 బిళ్లలుగల సీసా రు. 10/— మాత్రమే. ప్యాకింగు అండ్ పోస్టేజి రు. 2అదనం ఒకేదఫా 2 లేక అంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజి ఉచితం.

**BARRYS REMEDIES LABORATORIES, (A.P.M.)**
G. P. O. Box No. 874, CALCUTTA.

ఓం! తత్! సత్!



## సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"
సిద్ధుం సాటిలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

## 'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దుర్లు, పోట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి నుత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టవడుట, చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

**1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3.00**

**8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 6/- తపాల ఖర్చు రు. 2/-**

సిద్ధ డాక్టర్

## కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

*5/22, మేల్ మాయిల్* **P.O., (N.A. Dt.)**

# పాపపుణ్యాల ఫలం



బులుసు వేంకటరమణయ్య: ధర్మపథం

తప్ప మిగిలినవన్నీ—ప్రాణికి జన్మాంతరం ఉన్నదని అంగీకరిస్తాయి. ఒక జన్మలో చేసిన పాపపుణ్యాల ఫలాన్ని ఆ జన్మలో కాకపోయినా, ఆ తరువాతి జన్మలో అనుభవించవలసి వుంటుంది.

మనకు తెలిసి కొన్నీ, తెలియకుండా కొన్ని పనులు జరుగుతూనే ఉంటాయి. అలాగే వాటిమూలంగా పాపమూ, పుణ్యమూకూడా తెలియకుండానే మనపద్దుకు ఎక్కుతాయి.

కొందరు 'పుణ్యమేమిటి? పాపమేమిటి?' అంటూ వాటి విషయంలో అవిశ్వాసాన్ని ప్రకటిస్తారు, కాని, మంచి, చెడ్డా ఉన్నాయని యుక్తాయుక్త వివేకం ఉన్నవారు ఒప్పుకోకతప్పదు వాటిని ఒప్పుకుంటే ఇవి కూడా ఉన్నవని తల ఊచవలసినదే!

మనకు ఒక చీమ కుట్టిందంటే బాధపడం, కాని, తేలు కుట్టిందంటే ఎంతో బాధ అనిపిస్తుంది. ఆవిధంగానే తెలియకుండా చేసే పాపాలు కనబడవు. తెలిసి చేసినవి—బయటికి చెప్పకపోయినా మనస్సును బాధిస్తూనే ఉంటాయి. అలాగే పుణ్యం విషయంలోనూకూడా గ్రహించాలి. ఎప్పుడో ఒకప్పుడు వీటి ఫలితాను అనుభవించ వలసిందే!

ఒక జన్మలోచేసిన పాపపుణ్యాల ఫలితాన్ని

తాను కోరకపోయినా

ఆ విధంగానే ఇతరులను హత్యచేసినా, దోపిడి మొదలైన వాటిలో పాల్గొన్నా గొప్పపాపం లభిస్తుంది. ప్రభుత్వం వల్ల కఠినమైన శిక్ష పొందవలసి వస్తుంది. తాత్కాలికంగా తప్పించుకుని పారిపోవచ్చు. కాని అలాటి దారుణ కృత్యాలు చేసినవారు ఎప్పటికయినా దొరికి పోక తప్పదు. తాము చేసిన ఘోరకార్యానికి తగిన ప్రాయశ్చిత్తాన్ని స్వీకరించవలసినదే!

ఇలా దోపిళ్లూ, హత్యలూ చేసి, తప్పించుకుని పారిపోయినవారు రోజాల్లో కాకపోయినా నెలల్లోగాని, నెలల్లో కాకపోయినా సంవత్సరాల్లోగాని దొరికిపోక తప్పదు. దీన్ని మన ప్రాచీనులే ఇలా వివరించారు.

'త్రిభిర్వర్షైః త్రిభిర్మాసైః
త్రిభిఃపక్షైః త్రిభిర్దినైః,
అత్యుత్కటైః పుణ్యపాపై
రిహైవ ఫలమశ్నుతే.'

'మిక్కిలి ఉత్కటములైన పుణ్యాలనుగాని, పాపాలనుగాని చేసినవారు వారు చేసిన కృత్యాలకు తగిన ఫలాలను ఈ జన్మలోనే అనుభవిస్తారు. అలా అనుభవించడం మూడు రోజుల్లో కావచ్చు; మూడు పక్షాల్లో కావచ్చు; మూడు మాసాల్లో కావచ్చు;

## పరిధి

జయలక్ష్మి చప్పున చల్లబడిపోయింది.

'రెండో పెళ్లివాడని ఆలోచిస్తున్నావా',

'అబ్బే అదేంలేదు నాన్నా! అడిగి నలుగురిలోనూ తేలికయి పోతామేమో అని భయపడు తున్నాను.'

'మరి అడక్కపోతే ఎలాగే' అంది పార్వతమ్మ విసుగ్గా.

జగన్నాథంగారు కాస్సేపు ఆలోచించారు.

'అమ్మాయి చెప్పింది నిజమే. ఎవరిచేత

హృదయాల్లోను తిరిగి ఎదురు చూడటం తటస్థించింది. తులశమ్మగారికి ఈ పనప్ప చెప్పటానికి నిర్ణయించారు.

ఆ మర్నాడే సెంట్రల్ సౌత్ రైల్వేలో పనిచేస్తున్న కొడుకు దగ్గర్నించి ఒక ఉత్తరం వచ్చింది.

'నాన్నగారికి నమస్కారములు.

మన జయకి ఇక్కడొక సంబంధం నిశ్చయించాను. కుర్రవాడికి తల్లి ఒక అక్కగారు తప్ప వేరెవరూ లేరు. మనలాంటి సంసారమే వారిదీను. మా కిద్దరికీ మంచి స్నేహం. మా స్నేహాన్నిబట్టే జయని పెళ్లి చేసుకోవటానికి ఇతను ఇష్టపడ్డాడు. ఖర్చులు పెట్టుకుని మీరిక్కడకు రాగలిగితే చాలు. కుర్రవాడు యువకుడు మంచివాడు. కాబట్టి మీరు వేరు ఆలోచనలేకుండా వెంటనే బయల్దేరి రండి.

ఇట్లు మీ కుమారుడు
చంద్రశేఖరం.

జగన్నాథంగారు ఈ ఉత్తరాన్ని చూపించి జయలక్ష్మి అభిప్రాయం అడిగారు.

ఒక రాత్రంతా ఆలోచించింది జయలక్ష్మి. 'అన్నయ్య చూసిందే రైటు చేయండి నాన్నగారూ. నా దగ్గర నర్సరీకి వచ్చే ఒక పిల్ల తండ్రిని పెళ్లి చేసుకోవటం ఎందుకో నా